# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 162 పేజీలు - 8 మంగళవారం 06 మే 2025


## నీట్ షిఫ్ట్ పరీక్షల వివాదం... కేంద్రానికి సుప్రీం నోటీసు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే5:** నీట్ పిజి 2025 పరీక్ష రెండు షిఫ్ట్‌ల నిర్వహణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై సోమవారం అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ పిటిషన్లపై కేంద్రం ఇతర సంబంధిత పక్షాలకు నోటీసులు వెలువరించింది. తమ వివరణ ఇచ్చుకోవాలని ఆదేశించింది. ఇటీవలే కేంద్ర విద్యాశాఖ పిజి నీట్‌ను రెండు దశలుగా నిర్వహించాలని నిర్ణయించింది. సంబంధిత నోటిఫికేషన్‌ను వెలువరించింది. పరీక్షను జూన్ 15న ఒకే ఒక్క దశలో నిర్వ హించాలని , అభ్యర్థులు పారదర్శక, సార్వత్రిక సముచిత రీతిలో పరీక్షలు రాసేందుకు ఈ సింగిల్ షిఫ్ట్ ఉపయో గపడు తుందని పిటిషనర్లు తెలిపారు. న్యాయమూర్తులు బిఆర్ గవ య్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఏడుగురు మెడికల్ ప్రాక్టిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లను విచారించేందుకు అంగీకరించింది.

# తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి



- మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణ
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం
- ప్రపంచ వ్యాప్తంగా పాల్గొననున్న 116 దేశాలకు చెందిన యువతులు
- దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు
- అతిథులను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్న సీఎం

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 05:** తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కాబోతున్న మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు, అతిథులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్నారు. పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులందరూ

వివరాలు 2లో



## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నరగ్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**తొలి అక్షరం/కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 05:** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ

వివరాలు 2లో

## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 05:** తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు.

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/సిద్ధిపేట,మే5:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని

వివరాలు 2లో



## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే5:** భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు-బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది

వివరాలు 2లో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,మే5:** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం

వివరాలు 2లో

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

- బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు



**తొలి అక్షరం/ హైదరాబాద్, మే 05:** బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై

వివరాలు 2లో

## మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

- రాష్ట్రాలకు కేంద్రం సూచన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే5:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్రం సూచించింది.బుధవారం అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. భ్రదతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన చేసింది. స్వీయ రక్షణపై విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కల్పించాలని తెలిపింది.



## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు– సమాచారం అందుతోంది. ఈ భూకంప్రనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు– తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు– తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ– అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ– జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీవల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ– అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

**తొలి అక్షరం/వికారాబాద్,మే5:** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు– ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు– అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు– రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్‌వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమానికి వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు హైదరాబాద్‌లో వారు పర్యటించనున్న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ తెలంగాణ తల్లి వంటి ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. వారికి అవసరమైన రవాణా, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలన్నారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం రాకూడదన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలన్నారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

(మొదటి పేజీ తరువాయి)

రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు– చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యునికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు– చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఈఈఓ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానేప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి–2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు– చెల్లించామని అన్నారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఏసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో జీవిస్తున్నారని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందిన వారు కూడు, గుడ్డ, గూడు లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు.

# ఘనంగా రామచంద్రు నాయక్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/మరిపెడ, మే 5:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటో రామచంద్రనాయక్, ప్రమీల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో సుమారు 40 కేజీల కేకును కట్ చేశారు. ఈ కేకు కాంగ్రెస్ మూడు రంగుల కలయికతో సుమారు రెండు రోజులపాటు కేకును తయారు చేసినట్లు తెలిపారు ఈ కేకు పలువురుని ఆకర్షింప చేసింది. అని అన్నారు అంతేకాకుండా 10 సంవత్సరాల తర్వాత డోర్నకల్ లో గెలవడంతో కార్యకర్తలు ఆనందం అంతా ఇంతా కాదు అన్నారు జన్మదిన, వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు బానోతు నరేష్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జనరల్ సెక్రెటరీ అఖిల్ నాయక్, అనిల్, మేఘనాథ్, నాగేంద్ర చారి, గౌతమ్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్ర ప్రభుత్వనిధి ఆర్భాటం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది

- షాద్ నగర్ మున్సిపాలిటీలో గల 9,14,25,27, వార్డులలోని రేషన్ షాపులను సందర్శించిన షాద్నగర్ బిజెపి మున్సిపల్ నాయకులు






**తొలి అక్షరం/షాద్ నగర్, మే 05:** పట్టణ అధ్యక్షుడు కే హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో రేషన్ షాపులలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం ఇస్తూ రాబోయే మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని సంకల్పించిన సందర్భంగా షాపుల వద్ద నరేంద్ర మోడీ చిత్రపటంతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి మరీ లబ్ధిదారులతో మాట్లాడి రేషన్ షాపుల వద్ద సక్రమంగా డీలర్ తూకం సరైన విధానంలో ఇస్తున్నారా లేదా అని చెక్ చేసి ప్రతి ఒక్క లబ్ధిదారుడు తమకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని మీరు వేలిముద్ర వేసే క్రమంలో వచ్చే స్లిప్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తుంది అనేది గమనించుకొని రాబోవు రోజులను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లక్ష్యంగా స్థానిక సంస్థలతో పాటు రాబోవు ఎలక్షన్లు ఏవైనా కూడా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి గెలిపించవలసిందిగా లబ్ధిదారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ మల్చల మురళి బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, వంశీకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కురుమయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం రుషికేశ్, ఉపాధ్యక్షుడు మల్చలం రాము, ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహ, మధు, అంజి, మహేష్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కుక్కలతో పరేషాన్ అవుతున్న వాకింగ్ జాకింగ్ సభ్యులు

- మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో కుక్కలను అరికట్టాలి: మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేందర్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఎందరో ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, క్రీడాకారులు వాకింగ్, జాగింగ్ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తూనే ఉన్నారు. వేసవి సెలవుల కారణంగా ఎందరో వారి కుటుంబ సభ్యులను తీసుకొని ఉదయం, సాయంత్రం క్రీడామైదానంలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎక్కడినుండో వీధి కుక్కలు మైదానంలో స్వైరవిహారం చేస్తూ వాకింగ్ కు వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లల మీద ఎగబడుతున్నాయి కనుక రాష్ట్రంలో చాలా చోట్ల కుక్కల దాడుల వలన కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయాలను దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి క్రీడామైదానంలో తిరిగే వీధి కుక్కలను ప్రజలకు దూరంగా విడిచిపెట్టేలా మీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి ప్రజల ఆరోగ్యం కాపాడాలని విజ్ఞప్తి చేయుచున్నాము.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల పోరాటాలే ఏకైక మార్గం

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కమ్యూనిస్టుల పోరాటాలే ఏకైక మార్గం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. అయ్యగారి పెల్లి సిపిఐ గ్రామ శాఖ సమావేశం గుడికి పిచ్చయ్య అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ముసు పెన్నడు లేనివిధంగా దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని మోడీ అవలంబించిన కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపద కారు చౌకగా కట్టబెట్టడమే కారణమని తీవ్రంగా విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగిన నిరుద్యోగ సమస్య మునుపెన్నడూ లేనివిధంగా పెరిగినా, రైతాంగం తీవ్ర సంక్షేమంలో కూరక పోయినా పట్టించుకోని ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలే మార్గమని అన్నారు. బొల్లు వెంకన్న సిపిఐ గ్రామ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా గజ్జి చంద్రయ్య ఏడుగురుతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడే వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపం దగ్గర అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, కలగూర నాగరాజు, నర్సింగం, గురవయ్య, కంధుల యాకయ్య, బొడిగ పిచ్చయ్య, తాడబోయిన యాకన్న, జిన్న వీరయ్య, సూర్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి: (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి





**తొలి అక్షర/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు. గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్. ఆర్. ఈ. జి. ఎస్ పనికు ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కువ జనాభా ఉండడం వలన ప్రతి సారీ తొర్రూరు మండలానికి వెళ్ళడం జరుగుతుందని, దయచేసి అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తమకు దళిత బంధు సాంక్షన్ అవటం వలన పౌల్ట్రీ ఫారం నిర్మాణాలు పూర్తి చేశామని, దళిత బంధు పథకం ద్వారా మిగిలిన డబ్బులు సాంక్షన్ చేయుటకు పలుమార్లు కార్పోరేషన్ వారికి విన్నవించుకున్నామని దయచేసి దళిత బందు ద్వారా మిగతా డబ్బులను త్వరగా సాంక్షన్ చేయగలరని కోరారు. ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి రెవెన్యు(31),హౌసింగ్(8),పంచాయతీ (5) ఇతర శాఖలు(30) సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు తగు ఆదేశాలు చేశారు. ఈ ప్రజావాణీ లో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి , డి. ఆర్. డి. ఎ మధుసూధనరాజు, సి. పి. ఓ సుబ్బారావు, డి సి ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం, బి. సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి. పి. ఓ హరిప్రసాద్, డి. డబ్లు. ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, ఎల్. డి. ఎం ఆర్. సత్యనారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని విప్లవ సాంస్కృతికోద్యమ సారథి కామ్రేడ్ అరుణోదయ రామారావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో కామ్రేడ్ రామారావు 6వ వర్ధంతి సభను నిర్వహించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యవర్గం. ప్రజా సంస్కృతి, సాహిత్యం, ప్రజా కళలు ప్రజా జీవితంలో విడదీయరానివని వాటి వ్యాప్తి కోసం కామ్రేడ్ అరుణోదయ రామారావు తన జీవిత కాలాన్ని వెచ్చించాడని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. సోమవారం నాడు ఆలేరు రైల్వే గేట్ ఐఎఫ్టియు కార్యాలయంలో కామ్రేడ్ రామారావు 6వ వర్ధంతి సభ అరుణోదయ జిల్లా అధ్యక్షుడు శిఖిలం కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. సభకు ముందు కామ్రేడ్ రామారావుకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, కామ్రేడ్ రామారావు డప్పుపై దరువేస్తూ తన ఆట పాటలతో, రాగాలు ఆలపిస్తున్నపుడు రాళ్ళను, రత్నాలను కరిగించేలా ప్రజలను ఆకర్షించే, చైతన్య పరిచే విధంగా కామ్రేడ్ రామారావు జీవితాంతం విప్లవ సాంస్కృతిక ఉద్యమ అభివృద్ధికి విశేశంగా కృషి చేశాడని కొనియాడారు. కామ్రేడ్ రామారావు వివిధ కళాప్రదర్శనలు, నృత్యాలు, వీధి నాటకాలను ప్రజల్లో ప్రదర్శిస్తూనే, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని అసమానతలతో తీవ్రమైన అంతరాలను సృష్టిస్తున్న సమాజాన్ని సమూలంగా మార్చివేసి దాని స్థానంలో సమతా మమతల సమానత్వ సమాజమైన నూతన ప్రజాస్వామిక విప్లవం లక్ష్యం కోసం సాహసోపేతంగా పోరాడారని ఆ క్రమంలోనే అనారోగ్యంతో 2015 లో అమరులయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, అరుణోదయ జిల్లా కార్యదర్శి దార భాస్కర్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గడ్డం మంకయ్య, అరుణోదయ జిల్లా నాయకులు యెలగందుల సిద్దులు, ఆర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

- తేదీ 6-5-2025 ఉదయం 10 గంటలకు - రామన్నపేట మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలిఖాన్



**తొలి అక్షరం/రామన్నపేట మే 5:** రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ 6-5-2025 ఉదయం 10 గంటలకు కలదు విత్తన నాణ్యత మొలక శాతం పరీక్ష అంశం పైన చర్చ జరుగును రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటనలో తెలిపినారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ రవళి రెడ్డిని కలిసిన నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి



**తొలి అక్షర/నర్సింహులపేట, మే 05:** మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్ రవళి రెడ్డి నీ నర్సింహులపేట పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లిరజనీకాంత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ సోమవారం మరిపెడలో నిర్వహించిన సర్వసభ సమావేశం నందున మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధ, తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడిని సన్మానించిన మా అసోసియేషన్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** సోమ రత్నశేఖర్ ను సన్మానం చేసిన మా అసోసియేషన్ అధ్యక్షుడు... లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం. మహబూబాబాద్ కిరాణ వర్తక సంఘం నూతన అద్యక్షులు గా ఎన్నికైన సోమ రత్నశేఖరం ను జిల్లా కేంద్రంలో మిత్ర బృందం, మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ఉపేంద్రం, పాలబిందల మల్లయ్య, ఆకుల శంభయ్య, పరందామయ్య, కొండ హన్మంత్, మామిండ్ల నర్సింహారావు, ఈగ శ్రీనివాస్, వోలం విద్యాసాగర్, జంగాల కిరణ్, సోమ ధనుంజయ్య, మార్కండెయ కిరాణం రాజేందర్, ఆశీష్, సోమ శ్రీనివాస్. పాల బిందెల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# లేమామిడి జంగం శేఖరయ్య మృతి బాధాకరం

- బీఆర్ఎస్ యువనాయకులువై. రవీందర్ యాదవ్




**తొలి అక్షరం/కేశంపేట, మే 05:** అనారోగ్యంతో మృతి చెందిన కేశంపేట మండలం లిమామిడి గ్రామానికి చెందిన శేఖర్ అయ్యగారి మృతి బాధాకరమని బీఆర్ఎస్ యువ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు. ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, నాయకులు జమాల్ ఖాన్, మన్మథ రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ పోలీసు రియల్ హీరోస్ -జీ అవార్డులు 2025



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** జీ తెలుగు న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ – జీ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో విధి నిర్వహణలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన రాష్ట్రవ్యాప్తంగా 22 మంది పోలీసు సిబ్బందిని గౌరవించారు. ఇందులో సాయుధ బలగాల్లోని అన్ని విభాగాలు కంప్యూటరైజేషన్ లో సమర్థవంతంగా సేవలు అందించినందుకుగాను ఈ అవార్డును ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి మహేందర్ తండ్రి సత్యనారాయణకి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.ఇంతకు ముందు కూడా మహేందర్‌కు పోలీస్ ఉన్నతాధికారులచే పలు ప్రశంసాపత్రాలు, డీజీపీచే 50, 000/- రివర్డుతో పాటు, చాలా క్యాష్ రివార్డులు లభించాయి.

# బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం పరిధిలోని శేరిగూడ భద్రయపల్లిలో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్ , జైపాల్ యాదవ్,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ మరియు రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ ఆహ్వానించడం జరిగింది. మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజ సింహం చార్యులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండిరవికుమార్, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ ఎంపిటిసి పోయిలపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మత్స్య కార్మిక సంఘంకార్యదర్శి పిట్టల సుధాకర్, పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)**



**తొలి అక్షరం/రామన్నపేట మే 5:** నల్గొండ జిల్లాలో ఓ మహిళా కల్లును సంచిలో తీసుకొని వెళ్తుంటే ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ కావాలని దింపి ఎండలో నిలబెట్టి ఆ మహిళను ఇబ్బందులకు గురి చేసినారు దీని తీవ్రంగా తెలంగాణ రాష్ట్ర సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక యాదాద్రి జిల్లా సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను ఒక మహిళను ఎండలో నిలబెట్టడం యావత్ గీత కార్మికులు సంఘటనను ముక్తకంఠంతో ఖండించాలని బా ధ్యులైనఆర్టీసీడ్రైవర్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి తెలిపినారు

# కేంద్ర రోడ్లు , రవాణా మంత్రిత్వశాఖ మంత్రికి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వివరించిన భువనగిరి ఎంపీ చామల

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్లు మరియు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీని హైదరాబాద్ లో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వారికి వివరించారు.వారికి ఆయన ప్రస్తావించిన అంశాలు: 1)యాదగిరిగుట్ట కారిడార్ అభివృద్ధిపై చర్చ. భువనగిరి పార్లమెంటు పరిధిలోని యాదగిరిగుట్ట ఆలయ పరిసర కారిడార్ ప్రాంతంలోని రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాచీన దేవాలయాలు మరియు వారసత్వ గ్రామాల మధ్య సరైన రహదారి కనెక్టివిటీ లేకపోవడం వల్ల భక్తులు మరియు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, కొలనుపాక, కీసరగుట్ట, పెంబర్తి ప్రాంతాల మధ్య కనెక్టివిటీ లోపం గురించి వివరించారు. 2)రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు: భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ రెండు ప్రధాన రహదారి అభివృద్ధి ప్రతిపాదనల గురించి కేంద్ర మంత్రికి ఎంపి కిరణ్ వివరించారు.(1) ఔటర్ రింగ్ రోడ్ నుండి పెంబర్తి వరకు రహదారి అభివృద్ధి(ఎగ్జిట్ 8 – కీసార జంక్షన్ ? యాదగిరిగుట్ట ? కోలనపాక ? పెంబర్తి) ఈ మార్గం యాదగిరిగుట్ట ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని, వరంగల్ మరియు కరీంనగర్ హైవేలపై ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని వివరించారు. (2) ఆలేరు నుండి



బచ్చన్నపేట వరకు లింక్ రోడ్ నిర్మాణం (ఎన్ హేచ్–163 మరియు ఎన్ హేచ్–365బి అనుసంధానం) ఇది కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి దగ్గరలో ఉంది, భక్తులకు రాకపోకలలో సౌలభ్యత కలిగిస్తుందని తెలిపారు. 3)బ్లాక్ స్పాట్ పరిష్కార పనులపై సూచనలు: హైదరాబాద్ %–% యాదగిరిగుట్ట రహదారి విభాగంలో ఇప్పటికే ఆమోదించబడిన క్రింది కీలకమైన బ్లాక్ స్పాట్ పరిష్కార పనులకు తక్షణ అనుమతి మరియు వేగవంతమైన ప్రక్రియ కోసం లేఖను కేంద్ర మంత్రికి అందజేశారు. 1. ఎన్టీపీసీ ఎక్స్ రోడ్ వెహిక్యులర్ అండర్ పాస్ (అన్నోజిగూడ జంక్షన్)2. ఘట్‌కేసర్ వియుపీ. 3. ఘట్టుమైసమ్మ ఎల్వీయుపీ. 4. అంకుషాపూర్ వియుపీ. 5. కొండమడుగు ఎల్వీయుపీ. 6. ఎయిమ్స్ బిబినగర్ వెహిక్యులర్ అండర్ పాస్ %ు% లైట్ వెహిక్యులర్ అండర్ పాస్. 7. సింగనగూడెం అండర్ పాస్. ఈ పనులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రాణ



నష్టం నివారణకు కీలకమైనవని ఎంపీ కిరణ్ పేర్కొన్నారు. 4)ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం అవసరం:రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్ద అంబర్‌పేట్ మరియు లక్ష్మారెడ్డి పాలెం ప్రాంతాల్లో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి సంబంధించి ఎంపీ చామల కిరణ్ కేంద్ర మంత్రిని కోరారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో 100కి పైగా కాలనీలు ఏర్పడటంతో, ప్రజలు తీవ్రమైన రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయోజనులు, విద్యార్థులు రోజూ 1–2 కిలోమీటర్లు నడవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల సౌకర్యం మరియు భద్రత దృష్ట్యా పెద్ద అంబర్ పేట, లక్ష్మారెడ్డిపాలెం లలో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జలను వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం



**తొలి అక్షరం/నర్సంపేట మే 5:** తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్,రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ..నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యం లో డిప్యూటీ తహసిల్దార్ రేణుక కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని.తెలంగాణ రాష్ట్రంలోని కొన్నిప్రాంతాల్లో,పాకిస్తాన్,బంగ్లాదేశ్, రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని సమాచారం అందింది.ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము.అని ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా,కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉందిఅని ఇది స్థానిక ప్రజల భద్రతకు,సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు.అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి,వారిని గుర్తించడముతో పాటు,కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి విన్నపించుకోవడం జరిగింది.అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య మల్యాల సాంబమూర్తి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్,బీజేవైఎం కార్యదర్శి చిలివేరు అన్వేష్,చొప్పరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**తొలి అక్షరం/ హనుమకొండ మే6:** రాజమండ్రిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరియు కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన పహెల్ గాం అమరవీరుల జ్ఞాపకార్థం కొరకు శాంతి ర్యాలీని గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 7-5-2025 బుధవారం ఉదయం 8 గంటలకు హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు.అనంతరం ర్యాలీ కన్వీనర్ అశోక్ పాల్ మాట్లాడుతూ ఈ ర్యాలీలో ప్రతి ఒక్క చర్చి మెంబర్స్ వారి యొక్క చర్చి బ్యానర్లు మరియు ప్లకార్డులతో సిద్ధపడి రాగలరని కోరారు ఈ ర్యాలీ గురించి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని ఈ ర్యాలీ ద్వారా మన ఐక్యతను తెలియజేయాలని ఈ కార్యక్రమంలో క్రైస్తవులు మైనారిటీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాన్సన్ ప్రసాద్, బోడ డిన్న, ఫ్రాంక్లిన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**● పిల్లల్లో మానసిక,శారీరక వికాసం సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయి: ఎం.ఈ.ఓ. బైరి సరళ**





**తొలిఅక్షరం/చెన్నారావుపేట మే 5:** మండల కేంద్రంలోని స్థానిక ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంపుల నిర్వహణను చేపట్టడం జరిగింది. మొన్నటివరకు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు ఇప్పుడు సెలవుల్లో ఆట,పాటలతో సరదాగా గడుపుటకు ఉచిత వేసవి శిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ తెలిపారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సరళ మాట్లాడుతూ పిల్లల్లో మానసికోల్లాసం, ఆటల్లో నైపుణ్యం కోసం నేటి నుండి మొదలై 15 రోజులపాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి,హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా, సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నలుగురు వాలంటీర్లను నియమించామని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం,చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ ,సైన్స్ ఎక్స్పరిమెంట్ మున్నగు అంశాలపై ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని, విద్యార్థులందరికీ పౌష్టికాహారమైన స్నాక్స్ అందజేస్తామని హెచ్ఎం జయ తెలిపారు. కళాజాత బృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషా మియా, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయు రాలు స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు.

# తిన్మార్ మల్లన్నను కలిసిన షాద్ బీసీ నేతలు

**● త్వరలో తిన్మార్ మల్లన్న షాద్ నగర్ రాక**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 05:** క్యూ న్యూస్ కార్యాలయంలో బీసీ ఉద్యమ పోరాట స్ఫూర్తి ఎంఎల్సీ తిన్మార్ మల్లన్న ని బీసీ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ వైఖరులు, అన్యాయాలు, అభివృద్ధిలో బీసీలకు తక్కువ ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై ముక్త కంఠంతో చర్చ జరగింది.ఈ నేపథ్యంలో బీసీ పొలిటికల్ జేఏసి కోఆర్డినేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్ , బీసీ జేఏసి నాయకుడు మదర్ నర్సయ్య , రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ , యువత అధ్యక్షులు దేశమోని శివ ముదిరాజ్, షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్ర శేఖర్ అప్పగారు బల్వీర్ సింగ్ తిన్మార్ మల్లన్న తో మాట్లాడుతూ షాద్ నగర్ బలంగా బీసీ ఉద్యమం పెరుగుతుందన్న అన్న బీసీ ల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నాం స్పందన చాలా బాగుంది బీసీలు సహనం కోల్పోతున్నారు. రాజకీయాల్లో మన స్థానాన్ని మనమే పోరాడి సాధించుకోవాలి. కోరికలతో కాదు, పోరాటంతో మాత్రమే బీసీ రాజ్యం వస్తుంది.అని అన్నారు తిన్మార్ మల్లన్న కూడా ధైర్యంగా స్పందిస్తూ %–% "మీరు నిజమైన బీసీ సైనికులు. మీరు చేస్తున్న పోరాటం చూస్తుంటే గర్వంగా ఉంది. ఎప్పుడు, ఎక్కడ మీకు అండగా ఉండాలో చెప్పండి. మీరు మీటింగ్ ఏర్పాటు చెయ్యండి తప్పకుండా వస్తాను. ఇక మీదట మన వర్గాన్ని చైతన్యం చేసి, రాజకీయ శక్తిగా నిలబెడదాం. బీసీల రాజ్యం మనం సాధించాల్సిందే!" అంటూ ఉత్సాహాన్నిచ్చారు.కచ్చితంగ షాద్ నగర్ త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేసి తిన్మార్ మల్లన్న ని పిలిపిస్తామని వారు అన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు


- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు
- ఉపాధి కూలీలకు పండ్లు పంపిణీ




**తొలి అక్షరం/నరసింహులపేట మే 05:** ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్ జన్మదినం సందర్భంగావారికి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ డోర్నకల్ నియోజకవర్గంలో పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో చౌరస్తాలో సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించికేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు. ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు. రామచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలుప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు...!10కిలోల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులువాడవాడల్లో కేక్ కటింగ్‌లు.. స్వీట్ల పంపిణీ మండల కేంద్రంలో ఐకేపీ సెంటర్లో సుమారు 200 మంది రైతులకు పండ్లు పంపిణీ పేద కుటుంబాలకు చీరల పంపిణీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంద్రమ్మ ఇండ్లు ప్రతి లబ్ధిదారులకు ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆయన అన్నారు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లకు లంచం అడుగుతే మాకు తెలియజేయాలని ఆయన అన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అని దిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్. మండల ప్రధాన కార్యదర్శి రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. యూత్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్. గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. ఎండి మహమ్మద్ ఖాన్. మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిర్ర సతీష్. మండల ఎస్టీ సెల్ దసురు నాయక్. గుండాల భిక్షం. అల్వాల శ్రీనివాస్. దోమల యాదగిరి. కాషా యాకయ్య నగేష్ తోపాటు అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తోపాటు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

- జనగణన దేశ అభివృద్ధికి,కుల గణన వెనుక బడిన వర్గీయుల అభివృద్ధికి సహకారం: బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్



**తొలిఅక్షరం/నర్సంపేట మే 5:** నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం కూడలి వద్ద ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ..బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం దగ్గర పట్టణ బీజేపీ నాయకులతో కలిసి పాలభీషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ..మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణన తో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన కులగణన,సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎంతో ముఖ్య మైన విషయమని,1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు,ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం,రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ,విద్యా,ఉద్యోగం ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా,ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసు కుని,ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చున్నారు,డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని,జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాముల వ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి,నరసింహా రాములు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,ఠాకూర్ విజయ్ సింగ్,కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి,దుగ్యాల సమ్మయ్య,ఠాకూర్ శివాంజన్ సింగ్,నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్,తాళ్లపల్లి రాము,బూసాని సుదర్శన్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్,కార్యదర్శి చిలువేరు అన్వేష్,నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ రిపోర్టర్‌ను పరామర్శించిన రాపోలు నరసింహ టిడిపి రాష్ట్ర నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట:** నవతెలంగాణ రిపోర్టర్ బూరుగు వెంకటేశం తల్లి బురుగు లక్ష్మమ్మఇటీవల మరణించగావిషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ.... బూరుగు వెంకటేశం రామన్నపేటలోని వారి స్వగృహంలో కలసివారి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారుఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహా, రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ బాధ్యులు మిర్జా ఫజల్ బేగ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘాల అధ్యక్షులు అప్పం రామేశ్వరం, తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు గోసిక చక్రపాణి, రామన్నపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండుగల రాములు, రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల సత్యం, చేనేత నాయకులు జెల్ల లక్ష్మీనారాయణ, నాయకులు వడ్లకొండ సత్తయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు... ఈ సందర్భంగా బూరుగు వెంకటేశం తల్లి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు

# బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా సతీష్



**తొలి అక్షరం/నరసింహులపేట/మే 05:** మహబూబాబాద్ జిల్లాలోని మూడు మండలాలకు బిజెపి మండల అధ్యక్షుల మరియు జిల్లా కౌన్సిల్ సభ్యుల నియామకం బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు తెలిపారుభారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సోమవారం విలేకరుల సమావేశంలో మానుకోట జిల్లా అధ్యక్షులు శ్రీ వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మానుకోట జిల్లాలోని మూడు మండలాలకు అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను బిజెపి సంస్థ గత రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ , జిల్లా ఎన్నికల అధికారి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది అన్నారు. నర్సింహులపేట మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సూరబోయిన సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన గండి రమేష్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, బిజెపి సీనియర్ నాయకులు పొదిళ్ల నరసింహారెడ్డి, గడ్డం అశోక్, పల్లె సందీప్, వెనమల సందీప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బిగ్ అలర్ట్..

**తొలి అక్షరం/నరసింహులపేట మే 05:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత జూన్ 2025లో రైతుల ఖాతాల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విడతలో అర్హత కలిగిన రైతులకు రూ. 2వేలు డబ్బులు పడతాయి. అయితే, ప్రభుత్వం ఇంకా పీఎం కిసాన్ 20వ విడత అధికారిక తేదీని ప్రకటించలేదు. జూన్ మూడో లేదా నాల్గవ వారంలో రైతుల బ్యాంకు ఖాతాలోకి రూ. 2వేలు విడత రావచ్చని భావిస్తున్నారు.గతంలో, పీఎం కిసాన్ 19వ విడత ఫిబ్రవరి 24, 2025న విడుదలైంది. 9.8 కోట్లకు పైగా రైతులు ప్రయోజనం పొందారు. వారిలో 2.4 కోట్ల మంది మహిళలు ఉన్నారు. 18వ విడత 2024 అక్టోబర్‌లో, 17వ విడత 2024 జూన్‌లో అందించారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 3 విడతలుగా రైతులకు రూ.6వేలు సాయం అందిస్తుంది. ప్రతి 4 నెలలకు రూ.2వేలకు రైతుల బ్యాంకు ఖాతాకు ట్రాన్స్‌ఫర్ అవుతాయి.ఎవరు అర్హులంటే?సాగు భూమి తమ పేరు మీద ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. అయితే, కొన్ని కేటగిరీల రైతులు ఈ పథకాన్ని పొందలేరు.సంస్థాగత భూస్వాములు : భూమి ట్రస్ట్ లేదా సంస్థ పేరు మీద ఉంటే.. అప్పుడు పథకం ప్రయోజనం పొందలేరు.ప్రభుత్వ ఉద్యోగులు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అర్హులు కారు. క్లాస్ IV, మల్టీ టాస్కింగ్ సిబ్బందికి మినహాయింపువృత్తి నిపుణులు : రిజిస్టర్డ్ వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, CA మొదలైన వారికి మినహాయింపు.పన్ను చెల్లింపుదారులు : గత అంచనా సంవత్సరంలో ఆదాయపు పన్ను చెల్లించిన రైతులు ఈ పథకం కిందకు రారు.మీరు అర్హత కలిగిన రైతు, డాక్యుమెంట్లు సరైనవి అయితే, జూన్ 2025లో వచ్చే 20వ వాయిదాను పొందవచ్చు. నేరుగా మీ బ్యాంకు ఖాతాలోనే డబ్బులు పడతాయి. రైతులు తమ వివరాలను సకాలంలో అప్‌డేట్ చేసుకోవాలి. అధికారిక పోర్టల్‌లో కూడా స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్‌ను కలిసిన సామాజిక సేవా కార్యకర్త సుధీర్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను ఆలేరుకు చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు. తెలంగాణ ప్రాంతంలో కలలకు నిలయమైన ఆలేరు నియోజకవర్గ కళాకారులకు, గాయకులు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ఆమెకు విజ్ఞప్తి చేశారు.

ఇంక్విలాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

# ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభం

- పేదల ఆకలి తీర్చడమే మా ఫౌండేషన్ లక్ష్యం




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 05:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఇంక్విలాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి చేతుల మీదగా ప్రారంభించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ,, పేదల ఆకలి తీర్చాలన్న ఇంక్విలాబ్ ఫౌండేషన్ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచిది. గ్రామాల నుండి వచ్చే పేద ప్రజల ఆకలి తీర్చడం మంచి విశేషమని తెలిపారు.ఇంక్విలాబ్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ,, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమని,మా ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారం అన్నదానం చేయాలని గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు మధ్యాహ్న సమయంలో వాళ్ళ ఆకలి తీర్చాలని ఉద్దేశంతోనే దీని మొదలుపెట్టాం అని తెలిపారు. పేదల ఆకలి తీర్చడమే మా ఉద్దేశం అని ఎన్నో ఇబ్బందులతో రోగులు డబ్బు లేక ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరుగుతుంది, కాబట్టి అలాంటి వారి ఆకలి తీర్చడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, మహమ్మద్ ఆఖిబ్, జిజో జాన్సన్, మహమ్మద్ జానీ,రాహుల్, ఒసామా, లక్ష్మణ్, మహేశ్వర్, కార్తీక్, ఇంతియాజ్, అయాజ్, మినాజ్, ముజమ్మిల్, ఖాజా, సయ్యద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్‌గా ఎన్నికైన గండి రమేష్ గౌడ్



**తొలి అక్షరం/నరసింహుల పేట 05 మే:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నర్సింహులపేట మండలంలోని కౌసల్యాదేవి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గండి రమేష్ గౌడ్ ను నియామకం చేసినట్లు బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు తెలిపారు. గండి రమేష్ గౌడ్ 2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బూత్ కమిటీ సభ్యులుగా, బూత్ కమిటీ అధ్యక్షులు గా,మండల ప్రధాన కార్యదర్శి గా వివిధ భాధ్యతల్ని విజయవంతంగా పూర్తి చేశారు,ఆయన పార్టీ కోసం నిస్వార్థంగా సేవ చేయడాన్ని గుర్తించి జిల్లా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించారు.ఈసందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ గండి రమేష్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో భాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు గార్కి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ నేటి నుండి బీజేపీ పార్టీ పటిష్టత కోసం అనునిత్యం క్రమశిక్షణ తో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు కృషి చేస్తామని తెలిపారు..

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో సోమవారం నాడు భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్యలు కలిసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశాలనుసారం లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం 14 మంది అందులో ఉన్నారు. మిగిలిన 6 మంది వారి సంబంధీకులు తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం వారికి రోజు వారి బోజన సదుపాయం, నాణ్యత పరిశీలించడం జరిగింది.

## కంఠ మహేశ్వర స్వామి,రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల బ్రదర్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సోమవారం రోజున శ్రీ కంఠ మహేశ్వర స్వామి , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకి విచ్చేసిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎం.డి. చామల భాను చందర్ రెడ్డి , చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి స్వామి వారికి , అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు . అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించి అందరినీ చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు . ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి , మధు, కూరేళ్ల నరేష్ గౌడ్ , కర్రె ప్రవీణ్ , గౌడ సంఘం నాయకులు , గ్రామ ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కనిపించడం లేదు



**తొలి అక్షరం/రామన్నపేట మే 5:** రామన్నపేట గ్రామానికి చెందినా పిట్టల దివ్య భర్త పిట్టల సందీప్ వయస్సు 23 సంవత్సరాలు ప్రతి రోజు చౌటుప్పల్ మండలం లోని లింగోజీగూడ నందు ఉన్న పెట్రోల్ బంకులో పని చేయడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగివస్తాడని. తేది 28.04.2025 రోజు ఉదయం 07.00 గంటలకు పెట్రోల్ బంకు కు పనికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళిన పిర్యాది భర్త పిట్టల సందీప్ సాయంత్రం వరకు రాలేదని. ఫోన్ చేస్తే స్వచ్ అప్ వస్తున్నదని. చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై పి. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలి

**● వికలాంగుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి ● మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి ● డైరెక్టర్ కార్యాలయం ముట్టడి కరపత్రం ఆవిష్కరణ ● ఎన్‌పీఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట మే 5:** వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని,ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు మార్చాలని, వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వికలాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎల్ పి ఆర్ డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య తెలిపారు.ఈ రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో మే 13న జరిగే డైరెక్టర్ కార్యాలయం ముట్టడి కరపత్రాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, జిల్లా అధ్యక్షులు సూరపంగా ప్రకాష్,జిల్లా కార్యదర్శి వి ఉపేందర్, జిల్లా కోశాధికారి కె లలిత,జిల్లా నాయకులు శ్రీహరి, శ్రీనివాస్, నర్సింహా లతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులున్నారు. 2014 లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది ఉంటే 4,90,044 మందికే పెన్షన్స్ వస్తున్నావి. 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. మహిళా వికలాంగులపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వికలాంగులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నవి. వైకాల్యం కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్య సంస్థలు లేకపోవడం వలన ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు. రాష్ట్రంలో ఉన్న టీసీపీసీ కేంద్రాలను బలోపేతం చేస్తూ, ఉమ్మడి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులకు ప్రమోషన్స్ లలో రిజర్వేషన్స్ అమలు కావడం లేదు.వికలాంగుల వివాహ ప్రోత్సాహం 2 లక్షలకు పెంచడంతో పాటు జంటలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం,ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే 5 లక్షల ప్రోత్సాహం, ఇవ్వాలని డిమాండ్ చేశారు. 40శాతం వైకాల్యం ఉన్న ప్రతి ఒక్కరికి పరికరాలు ఇవ్వడంతో పాటు చదువుతో నిమిత్తం లేకుండా వైకల్య తీవ్రతను బట్టి మోటారైస్డ్ వాహనాలు ఇవ్వాలి. ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి, 2016 ఆర్ పి డి చట్టం, 2017మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి మండల కేంద్రంలో భవిత సెంటర్స్ ఏర్పాటు చేసి, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్.హెచ్.సి కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలి.ప్రతి వికలాంగునికి సామజిక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థల్లో స్పెషల్ టీచర్స్ నియమించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం ఉంది. వికలాంగుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం మే 13న డైరెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హేచ్చరించారు



## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా మోడల్ అధ్యాపకుడు గుగులోత్ శేఖర్ నాయక్

**తొలి అక్షరం/నెక్కొండ మే 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక మోడల్ స్కూల్ నుండి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైన ర్ గా మోడల్ స్కూల్ లో ఆంగ్ల అధ్యాపకుడు గా పనిచేస్తున్న గుగులోతు శేఖర్ ను గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ మరియు లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించుకు నేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98% స్కిల్ అచీవర్లు గా గుర్తించామని పేర్కొంటూ, ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. వివిధ సంస్థలు, వ్యక్తులు వీరి సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.

## చల్లా శ్రీపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ మే 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చల్లా శ్రీపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట శాసనసభ్యులు జంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహనంలో సముద్రంగాఆనందంలో వసంతంగా సాధనలో విజయ శిఖరంగాస్నేహంలో పసిడి హృదయంగాతెలివిలో మహావృక్షంగానడవడిలో హంస మార్గంగాప్రజాసేవలో తరిస్తున్న నాయకుడిగానమ్మకంలో పార్టీ విశ్వాస కావ్యంగానాయకుడు దొంతి మాధవరెడ్డి, రంజిత్ రెడ్డి సారధ్య రత్నంగా ప్రవర్తనలో మాట తప్పని మానవత్వంగానియోజకవర్గ క్షేమమే తృప్తిగాప్రజల ఉద్ధరణలో ఉత్సాహ ప్రవాహంగాఅభివృద్ధి దారిలో పరిమళ ప్రతిబింబంగావిపత్తులో నేనున్నానని భరోసానిచ్చే బంధువుగా నడుస్తున్న నిలువెత్తు నిజాయితీ కొలమానంగాదానంలో చేతికి ఎముకలేని మనసు సుగంధంగా ప్రకాశిస్తూ.అనితర సాధ్యమైన పోటాపోటీ ప్రజాస్వామ్య దారిలో ప్రకాశిస్తున్న చల్లా శ్రీపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల అధ్యక్షులు భక్కీ అశోక్, గై లక్ష్మణ్ చెన్నకేశవులు, మేరుగు విజయ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వేసవి ఉచిత శిక్షణ శిబిరం





**తొలి అక్షరం/నెక్కొండ మే 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వేసవి ఉచిత శిక్షణ శిబిరం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వము ప్రారంభించిన, వేసవి ఉచిత శిక్షణ శిబిరమును ఎం ఈ ఓ రత్నమాల నెక్కొండ హై స్కూల్, సూరిపల్లి హై స్కూల్ నందు, ప్రారంభించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్,కరాటే గేమ్స్ మరియు స్పోర్ట్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలలో శిక్షణ ఇస్తారు. ఇట్టి అవకాశంను మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రంగారావు,పరమేశ్వర్, ఉపాధ్యాయులు ఉప్పలయ్య,ఐలయ్య, కుమారస్వామి,కిషన్ రావు,సుజాత, కరాటే ఇన్స్పెక్టర్లు నెక్కొండ హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్స్ అయ్యుం మరియు శ్రేష్టన్ కుమార్ పాల్గొన్నారు.

## మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో నాన్ మైనార్టీ ఖాళీలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** 2025 – 26 విద్యా సంవత్సరానికి మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, మహబూబాబాద్ లో,5వ తరగతి లో నాన్ మైనారిటీస్, బి.సి, ఎస్సీ, ఎస్టీ, ఓ.సి. ల ప్రవేశాలకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఈ నెల 7 తారీఖున ఉదయం 11:00 గంటలకు డ్రా తీయబడునని ప్రిన్సిపల్ డా". జి .శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపినారు.తల్లి తండ్రులు డ్రా కు హాజరుకావలెననీ కోరినారు. ఈకార్యక్రమానికి పర్యవేక్షకులుగా బి. శ్రీనివాస రావు,జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి రమేష్, లాల్ హట్కర్,ఉమ్మడి వరంగల్ జిల్లా టీమ్రీస్ సమన్వయకర్త హాజరవుతారని, పాఠశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు డ్రా ను నిర్వహిస్తారని మైనారిటీస్ స్కూల్ ప్రిన్సిపల్ డా" జి.శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపినారు.

## కళాకారులు గాయకులు రచయితలకు ప్రభుత్వ పరంగా అవకాశం కల్పించాలి

**- తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ ను కలిసిన సామాజిక సేవా కార్యకర్త సుధీర్ కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను ఆలేరుకు చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సోమవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు. తెలంగాణ ప్రాంతంలో కలలకు నిలయమైన ఆలేరు నియోజకవర్గ కళాకారులకు, గాయకులు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ఆమెకు విజ్ఞప్తి చేశారు.

## మండల కేంద్రంలో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

**● జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం**

**● మండల అధ్యక్షులు నాయిని అనూష -అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ మే 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని అనూష –అశోక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని అనూష –అశోక్ మాట్లాడుతూ..జనగణన తో పాటు కులగణన,చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి నెక్కొండ మండలంలో అంబేద్కర్ స్టాచ్ వద్ద బీజేపీ నాయకులతో పాలాభిషేకం చేయడం జరిగింది.ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని జనగణన కులగణన సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని,1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు,ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, జరుగుతుందని వారు తెలియజేశారు.

## ఓబిసి మహిళా సింహ గర్జనకు మందకృష్ణ మాదిగను ఆహ్వానించిన ఓబిసి సెంట్రల్ రాష్ట్ర అధ్యక్షులు కాదూరి అచ్చయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే5:** ఓబీసీ మహిళా సింహ గర్జన సభకు మద్దతుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మరియు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను రావాలని వారిని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో సోమవారం రోజున కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన ఓబిసి సెంట్రల్ కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి,ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కాదురి అచ్చయ్య.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అసెంబ్లీలో శాసనసభ్యులు మరియు పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు 33 శాతం చేయాలనీ డిమాండ్ తో సింహగర్జన చేపడుతున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలకు రిజర్వేషన్లు సగభాగం అని చెప్తున్న పాలకులు 33%ఇవ్వలేకపోతున్నారని అన్నారు. దాని కోసమే ఈ సింహ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని దానికి పెద్ద ఎత్తున మహిళలు అందరు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద శంకర్ మాదిగ, బూడిద జానీ మాదిగ, ఓబీసీ నాయకురాలు సువర్ణ, విజయలక్ష్మి మరియు నాయకులు వివేక్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన విద్యార్థులు

**తొలి అక్షరం/రాయికల్ మే 05:** రాయికల్ మండల కేంద్రంలోని అయోధ్య కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన చంద్రకళ 969 మార్కులు,బొంత సాత్విక 558 మార్కులు జంగ సాహిత్య 540 మార్కులు వచ్చిన విద్యార్థులను స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, జిల్లా విద్యాధికారి రాము, జి సి డి వో అనుపమ అభినందించడం జరిగింది. విద్యార్థినిలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, రివిజన్ టెస్ట్ ల నిర్వహణ, క్రమం తప్పకుండా తల్లిదండ్రుల సమావేశాల వలన ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శోభారాణి తో పాటు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శ



**తొలి అక్షరం/నర్సంపేట మే 5:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,తల్లి కేతిరెడ్డి సుమతి గత నాలుగైదు రోజులుగా న్యూరో ప్రాబ్లం,ఆర్తో ప్రాబ్లం తో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ లో చికిత్సపొందుతున్నసందర్భంగా వారి తల్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నకున్నారు అంతేకాకుండా వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,రెడ్కో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్.సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంనీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కుమారుడు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 5:** సోమవారము హైదరాబాద్ జూబ్లీహిల్స్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కుమారుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పోరిక సాయి శంకర్.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే05:** తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్ లో 2003–04బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం సోమవారం పట్టణ కేంద్రంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు శారద హై స్కూల్ హెచ్ఎం టి.శారద లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది.ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జిడికె ఓసీ 5 ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడి దుర్మరణం

**తొలి అక్షరం/గోదావరిఖని: మే05:** సింగరేణి ఆర్జీ 1 ఏరియా పరిధిలోని జిడికె ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్ట్ లో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో వికాస్ యాదవ్ (40) అనే కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం చెందాడు. గుట్కా ఎక్కువగా నమిలే ఇతను లారీ డోర్ తీసి దానిని ఊంచడానికి కిందకు వంగగా, అదుపు తప్పి కిందపడ్డాడు. అదే సమయంలో కిందపడ్డ అతనిపైనుంచి లారీ వెనక టైర్లు వెళ్ళగా వికాస్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/దేవరకద్ర:** మూసాపేట్ మండల కేంద్రంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆమె భౌతిక దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ వనపర్తి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ బాలు నరసింహులు ఎంపీటీసీ సిజి గోవర్ధన్ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ మాజీ ఎంపీపీ కృష్ణయ్య తిరుపతయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ముషీరాబాద్ కేర్ హాస్పిటల్లో ఉచిత ఆస్థమా పరీక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 05 :** ప్రపంచ ఆస్థమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 6న ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ లో 'ప్రతి క్షణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోండి' పేరుతో ఉచిత ఆస్థమా అవగాహన, స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.భారతి తెలిపారు. సీనియర్ శ్వాసకోశ నిపుణుడు డా.సయ్యద్ అబ్దుల్ అలీంతో కలసి ఆమె మాట్లాడుతూ ఆస్థమా కారణాలు, గుర్తింపు, చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చిన్నారెడ్డితో కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా భేటీ

**తొలి అక్షరం/వనపర్తి:** కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టీ.పీ.సీ.సీ. క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్బర్ బాషా ని శాలువాతో సన్మానం చేసిన చిన్నారెడ్డి . కర్ణాటక రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డి ని ఆహ్వానించిన అక్బర్ బాషా



# బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి

- పాలకుర్తిలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సన్నాహక సమావేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ
- ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి












**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 05:** పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడింది.ముఖ్య అతిథులు: డా.కడియం కావ్య, వరంగల్ ఎంపీ, శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, శ్రీ కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లాల అబ్జర్వర్లు: వరంగల్ జిల్లా: అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగాం జిల్లా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా: పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి..సభను ఉద్దేశించి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు..ఇతర ముఖ్యనేతలు కూడా కార్యకర్తల పాత్ర, ఓటర్లతో నేరుగా సంబంధం, సోషల్ మీడియా ఉపయోగం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరాడంబరతకు నిలువెత్తు రూపం..ప్రజానాయకుడు ప్రభుత్వ విప్ డా.రామచంద్ర నాయక్

### - జన్మదిన, వివాహ వార్షికోత్సవ వేడుకల్లో తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి (సాంబ)మే5:** నిరాడంబరతకు నిలువెత్తు రూపం, ప్రజానాయకుడు, నిత్యం ప్రజల మధ్య ఉండే డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ అని తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ అన్నారు.సోమవారం భార్గవ్ ఫంక్షన్ హాల్ బంగ్లాలో డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన,వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ కలిసి సెకండ్ ఇచ్చి జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పస్తం సాంబ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు పెళ్లి రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుడు అని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డా.రామచంద్ర నాయక్ మాట్లాడుతూ... తనకు శుభాకాంక్షలు తెలిపిన పస్తం సాంబకి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ప్రజలు చూపుతున్న ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాద బలంతోనే తాను ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.





## నిరుపేద ప్రజలకు ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత
- కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడురాష్ట్ర టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే5:** ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలకు ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజలకు ఒక వరంలాంటిదనీ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు.రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి చైర్మన్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తొక్ల చెన్నకేశవ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ....ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు,ప్రకృతి వైపరీత్యాలు వంటి ఊహించని కష్టాలు వచ్చినప్పుడు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. అటువంటి సమయంలో, సీఎం రిలీఫ్ ఫండ్ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తుందనీ ఆయన అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని వారికి, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, ఆస్తి నష్టం వాటిల్లిన వారికి ఈ నిధి ఎంతో ఊరట కలిగిస్తుందనీ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లభించే ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలకు ధైర్యాన్నిస్తుందనీ పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## మాసుల ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**తొలి అక్షరం/కోరుట్ల మే 5:** మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన మాసుల ప్రవీణ్ తండ్రి లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా సోమవా రం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తె లియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు

# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ-సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డీ ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# రామయణ మూవీపై సిఎం ఫడ్ణవీస్ ప్రశంసలు

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటు న్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను





నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాథ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించు కున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.



# శుభం ఓ మంచి మూవీ...ఆదరించండి



## - నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు-న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.